

మురుగునీటి శుద్ధ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న విద్యార్థులు

## విద్యార్థుల క్షేత్ర సందర్శన

కాగజ్‌నగర్, అక్టోబర్ 1: కాగజ్‌నగర్ పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయం విద్యార్థులకు ఆదివారం మున్సిపల్ కమిషనర్ అంజయ్య ఆధ్వర్యంలో క్షేత్ర సందర్శన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని ఫాతిమా కాన్వెంట్ విద్యాలయం ప్రాంతంలోని మురుగునీటి శుద్ధి ప్లాంట్‌ను విద్యార్థులు సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నవోదయ విద్యా లయం ప్రిన్సిపల్ చక్రపాణి, ఎన్విరాల్‌మెంట్ ఇంజినీర్ ప్రనీల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వంజారిగూడలో ఆరుగురిపై పిడుగు

జైనూర్,అక్టోబర్1: లింగాపూర్ మండలంలోని మామిడిపల్లి వంజా రి గూడ గ్రామానికి చెందిన ఆరుగురిపై ఆదివారం పిడుగు పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పొలం పనులకని ఉదయాన్నే చేనుకు వెళ్లిన రైతులు పొలం పనులు చేస్తుండగా 5గం.సమయం లోఉరుములతో కూడిన వర్షం గంట సేపు పడడంతో ఆరుగురిపై పిడుగు పడిందని వారు తెలిపారు. ట్రాక్టర్‌పై గ్రామానికి తీసుకొచ్చి జైనూర్ సర్కారు దవాఖానలో ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం ఉట్నూర్ ఆసుపత్రికి తరలించినట్లు డాక్టర్ అశోక్ తెలిపారు. దవాఖానలో ఆక్సిజన్ కొరత ఉన్నందున, అదేవిధంగా డాక్టర్ల కొరత ఉండడంతో ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం వారిని ఉట్నూర్ కి 108 ప్రత్యేక వాహనంలో తరలించినట్లు ఆయన తెలిపారు. పిడుగు పడిన వారిలో ముసళే రామేశ్వర్,లక్ష్మణ్, క్రిష్ణా,విద్య, జ్యోతి ఉన్నారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత




గాదే విజయ్‌కి సెల్‌ఫోన్‌ను అందజేస్తున్న ఎస్ఐ దీకొండ రమేశ్

సిర్పూర్(టీ), అక్టోబర్1 : సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసిన సెల్‌ఫోన్లను ఆదివారం సిర్పూర్(టీ) ఎస్ఐ దీకొండ రమేశ్ బాధితులు గాదే విజయ్, ధర్మపురి గోపాలస్వామిలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్ సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితుల మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేయాలని జిల్లా ఎస్పీ , డీఎస్పీ ఆదేశాల మేరకు సిర్పూర్(టీ) పోలిసుస్టేషన్ పరిధిలో మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న గాదే విజయ్, ధర్మపురి గోపాలస్వామిలకు చెందిన ఆధార్ కార్డు, ఐఎమ్ఈఐ నెంబర్లును సీఈఐఆర్ పోర్టల్‌లో పొందుపరచగా, అట్టి మొబైల్‌లను బ్లాక్ చేసి, ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు ఏవరైనా తమ మొబైల్ ఫోనును పోగొట్టుకున్నట్లైతే సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలను పొందుపర్చాలని సూచించారు. ప్రజలందరూ సీఈఐఆర్ అప్లికేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలనిఎస్ఐ సూచించారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

- ఎఫ్ఆర్‌వో వేణుగోపాల్
- కొనసాగుతున్న స్వచ్ఛాతాహీ సేవా పక్షోత్సవాలు



సిద్ధేశ్వర గుట్ట సమీపంలో చెత్త సేకరిస్తున్న అధికారులు, విద్యార్థులు

పెంచికల్ పేట్, అక్టోబర్ 1: పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని ఎఫ్ఆర్‌వో వేణుగోపాల్ పేర్కొన్నారు.ఆదివారం మండలంలోని లోడ్పల్లి బీట్ పరిధిలో గల సిద్ధేశ్వర గుట్ట పరిసర ప్రాంతాల్లో స్వచ్ఛతాసీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా  ఎల్లూరు ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు,అధికారులు చెత్త సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో సిద్ధేశ్వర గుహలు గిరిజన ఆరాధ్య దైవంగా కొలుస్తున్న నేపథ్యంలో ప్రజల తాకిడి ఎక్కువగా ఉంటుదన్నారు. ఈ ప్రాంతాన్ని ప్లాస్టిక్, కవర్లు, గ్లాసులు ఇస్తారులతో పర్యావరణ కాలుష్యం ఏర్పరుస్తున్నందున ఈ ప్రాంతంలోని చెత్తను సేకరించామని చెప్పారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకుదని దర్శనానికి వచ్చిన ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు. త్వరలోనే ప్లాస్టిక్, చెత్త కోసం కుండీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓలు రమాదేవి, ప్రభాకర్, ఎఫ్బిఓ వెంకటేశ్ , వాచర్లు, ఆశ్రమ పాఠశాల పీఈటీ తిరుపతి,విద్యార్థులు పాల్గొన్నారు.



పెద్దబండ అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను సేకరిస్తున్న అటవీ శాఖ అధికారులు

**• బెజ్జూర్‌లో..**

బెజ్జూర్,అక్టోబర్ 1: స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం బెజ్జూర్ రేంజ్ అధికారి దయాకర్ ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బెజ్జూర్ రేం జ్ పరిధిలోని అధికారులు కార్యాలయాల ఆవరణలు మరియు అటవీ ప్రాంతాలలోని జన సంచారాల ప్రాంతాలలో పేరుకపోయిన ప్లాస్టిక్ తదితర చెత్తను తొలగించారు. చెత్తను సేకరించి సంచులలో నింపి డంపింగ్ యార్డులకు తరలించారు. దీంతో పర్యావరణ పరిరక్షణలో తమ వంతు కృషిచేసినట్లు ఎఫ్ఆర్వో దయాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో శ్రావణ్, ఎఫ్ఎస్‌వోలు, ఎఫ్‌బీవోలు సిబ్బంది పాల్గొన్నారు.



బెజ్జూర్ అటవీ ప్రాంతంలోని మానిక్ దేవర వద్ద పేరుకపోయిన చెత్తను తొలగిస్తున్న అటవీ అధికారులు

**• సిర్పూర్(టీ)లో..**

సిర్పూర్(టీ),అక్టోబర్ 1:మండలంలోని పెద్దబండ అటవీ ప్రాంతం, సిర్పూర్(టీ) రైల్వే గేటు, అటవీ శాఖ రేంజ్ కార్యాలయంలో సిర్పూర్(టీ)అటవీ శాఖ రేంజ్ అధికారి పూర్ణచందర్ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం లో భాగంగా క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టారు. ఈ సందర్భంగా అటవీ ప్రాంతంలోని పరిసరా ప్రాంతాల్లోని ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు, అక్కడున్న చెత్తను తొలగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల వల్ల వన్యప్రాణులకు హానీ కలిగే అవకాశం ఉన్నందున ప్లాస్టిక్‌ను దూరం పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి అబ్దుల్ మసావీర్, ఎఫ్ఎస్‌వోలు సద్దాం హుస్సేన్, వొల్క మోహన్‌రావు, బీట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని ఓదార్చిన ఎమ్మెల్యే



ముత్తంపేటలో సత్తయ్య అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోనప్ప

కౌటాల, అక్టోబర్ 1: మండలంలోని ముత్తంపేటలో శనివారం సాయంత్రం పిడుగుపడి మృతి చెందిన ధోని సత్తయ్య అంత్యక్రియలు ఆదివారం నిర్వహించగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పాల్గొని వారి కుటుంబాన్ని ఓదార్చారు. పిడుగుపడి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శనివారం రాత్రి మృత దేహానికి నివాళులర్పించి, కుటుంబానికి ధైర్యాన్ని నింపారు. ఆదివారం జరిగిన అంత్య క్రియలకు ఉదయమే వెళ్లి కుటుంబీకులకు తన సానుభూతి తెలిపికుటుంబ సభ్యులకు భరోస నిచ్చారు. అధైర్య పడకూడదని అండగా నేను న్నాని హామీ ఇచ్చారు. మాజీ ఎంపీటీసీ–బీఆర్ ఎస్ సీనియర్ నాయకుడు ధోని అంజన్న తమ్ము డు సత్తయ్య కావడంతో అంజన్నను ఓదార్చి ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఆయనతో పాటు సర్పంచ్ శ్రీనివాస్, పార్టీ అధ్యక్షుడు వసంత్ రావుల, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

## భారత జాగృతిని బలోపేతం చేయాలి

కాగజ్‌నగర్, ఆక్టోబర్ 1: భారత జాగృతి సంస్థను గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు పర్శాచంద్రశేఖర్ పేర్కొన్నారు. పట్టణంలోని పెట్రోల్ పంపు ఏరియాలో ఆదివారం భారత జాగృతి యువజన విభాగం రాష్ట్ర కో కన్వినర్ సిద్ధిఖ్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్సీ కవిత ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జాగృతి సంస్థ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలని సూచించారు. రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా భారీ చేరికలు ఉంటాయని స్పష్టం చేశారు. ఇటీవలే పీజీ హెచ్‌ఎంగా పదోన్నతిపొందిన జాగృతి జిల్లా అధ్యక్షుడికి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాగృతి సంస్థ ప్రతినిధులు ముజమిల్, ముదసీర్, జావిద్, రాజేశ్, శివ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



విజయకేతనం చూపుతున్న భారత జాగృతి జిల్లా కమిటీ నాయకులు




దహెగాం: వృద్ధులను సన్మానిస్తున్న అధికారులు

# సీనియర్ సిటిజన్స్‌కు సన్మానం

కాగజ్‌నగర్ మున్సిపాలిటీ, అక్టోబర్1: ప్రపంచ వయోధికుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదురుగా ఉన్న ఆరె కుల సంఘ భవనంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ వయోధికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 90 సంవత్సరాలు దాటిన వయోధికులకు సేవలు చేస్తున్న కుటుంబ సభ్యులను సభా ముఖంగా వారి సేవలను కొనియాడి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట కార్యదర్శి మార్త సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు పూర్ణ చందర్‌రావు మాట్లాడుతూ రాష్ట సంఘం హైదరాబాద్ నుంచి జిల్లా, మండల సంఘాల యొక్క పనితీరును వివరించారు. పోస్ట్ కార్డుల ఉద్యమం, 2007–2011 చట్టం పని తీరును వివరించారు. ఈ సమావేశంలో కాగజ్‌నగర్ మండలాధ్యక్షులు యెల్లా గౌడ్, బంగారు బాబు, సాంబశావుడు, ప్రకాశ్, తూడూరు ప్రకాశ్, పలువురు సీనియర్ సిటిజన్లు, ఉపాధ్యయుల బృందం పాల్గొన్నారు.

**• వృద్ధులకు సన్మానం**

దహెగాం,అక్టోబర్1: ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని 82 సంత్సరాలు నిండిన పలువురి వృద్ధులను తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం సన్మానించారు. జాతీయ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వృద్ధులకు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు నాందేవ్,జూనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు